



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 349 సోమవారం 16-12-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## ప్రముఖ తబలా ప్లేయర్ జాకీర్ హుస్సేన్ ఇక లేరు



**హైద్రాబాద్, డిసెంబర్ 15**

ప్రముఖ తబలా వాద్యకారుడు ఉస్తాక్ జాకీర్ హుస్సేన్ (%ఘుNఅతీ ఎబంయిఖఅఅ%) ఇకలేరు. అనారోగ్యంతో అమెరికా శాన్ ఫ్రాన్సిస్కోలోని ఓ ఆసుపత్రిలో చేరిన ఆయన తాజాగా మరణించారు. గత వారం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఇన్నాళ్లు సంగీత ప్రపంచంలో యాక్టివ్‌గా ఉన్న జాకీర్ హుస్సేన్‌కు కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. జాకీర్ హుస్సేన్ ప్రసిద్ధ తబలా వాద్యకారుడు, ఆయన మార్చి 9, 1951న బొంబాయిలో (ప్రస్తుతం ముంబై) జన్మించారు. ఆయన తండ్రి ఉస్తాద్ అల్లా రఖా ఖాన్. ఆయన ప్రసిద్ధ తబలా వాద్యకారుడు. తండ్రి దగ్గర తబలా వాయించే కళ నేర్చుకున్నాడు. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ఏడేళ్ల వయసులో కచేరీలలో తబలా వాయించడం ప్రారంభించాడు. ముంబైలోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. జకీర్ యూనివర్శిటీ ఆఫ్ వాషింగ్టన్ నుంచి సంగీతంలో డాక్టరల్ డిగ్రీని పూర్తి చేశారు. ఆ తర్వాత జాకీర్ 1991లో ప్లానెట్ డ్రమ్ కోసం డ్రమ్మర్ మిక్కీ హార్ట్‌తో కలిసి పనిచేశాడు. ఇది గ్రామీ అవార్డును గెలుచుకుంది. తరువాత సంవత్సరాల్లో హుస్సేన్ అనేక చిత్రాల సౌండ్‌ట్రాక్‌లకు సహకరించారు. జాకీర్ హుస్సేన్‌కు 1991లో సంగీత నాటక అకాడమీ అవార్డు లభించింది. అట్లాంటాలో జరిగిన సమ్మర్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలకు సంగీతం అందించిన బృందంలో ఆయన కూడా సభ్యుడు. ఆల్-స్టార్ గ్లోబల్ కాన్సర్ట్‌లో పాల్గొనేందుకు 2016లో అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా వైట్‌హౌస్‌కి ఆహ్వానించిన తొలి భారతీయ సంగీతకారుడు కూడా. జాకీర్ హుస్సేన్‌కు 1988లో పద్మశ్రీ, 2002లో పద్మభూషణ్, 2023లో పద్మవిభూషణ్‌ను కూడా భారత ప్రభుత్వం ప్రదానం చేసింది. శశికపూర్‌తో కలిసి హాలీవుడ్ సినిమాలో నటించిన జాకీర్ హుస్సేన్ పలు సినిమాల్లో నటించారు. ఆయన 1983 బ్రిటీష్ చిత్రం హీట్ అండ్ డస్ట్‌లో యాక్ట్ చేశారు. శశికపూర్ కూడా ఈ సినిమాలో పనిచేశారు. జాకీర్ హుస్సేన్ 1998లో సాజ్ చిత్రంలో కూడా యాక్ట్ చేశారు. ఈ చిత్రంలో ఆయన సరసన షబానా అజ్మీ నటించింది. ఈ చిత్రంలో షబానా ప్రేమికుడి పాత్రలో జాకీర్ హుస్సేన్ నటించారు. మొఘల్-ఎ-ఆజం (1960) చిత్రంలో సలీం తమ్ముడిగా జాకీర్ హుస్సేన్‌కు కూడా ఆఫర్ వచ్చింది. ఆ సమయంలో అతని తండ్రి దానిని ఆమోదించలేదు. తన కొడుకు సంగీతంపై మాత్రమే దృష్టి పెట్టాలని అనుకున్నాడు.


## ఈవీఎంలపై నమ్మకం లేకపోతే.. ఎన్నికల్లో పోటీ చేయొద్దు: ఒమర్ అబ్దుల్లా



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్(ఈవీఎం)లపై నమ్మకం లేకపోతే పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయొద్దని జమ్మూ- కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. గెలిచినప్పుడు సంబరాలు చేసుకుని ఓడిపోయినప్పుడు మాత్రం ఈవీఎంలను నిందించడం సరికాదని తమ మిత్ర పక్షమైన కాంగ్రెసపై ఆయన పరోక్షంగా విమర్శలు చేశారు. ఈ మేరకు పీటీఐకి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. "ఈవీఎంల ద్వారా వంద మందికి పైగా మీ పార్టీ అభ్యర్థులు ఎంపీలుగా గెలిచినప్పుడు సంబరాలు చేసుకుని, కొన్ని నెలల తర్వాత మరో ఎన్నికల్లో మీరు అశించిన స్థాయిలో సీట్లు రాకపోతే ఈవీఎంలను నిందించడం సరికాదు" అని అన్నారు. ఓటర్లు ఒక్కోసారి ఒక్కో వ్యక్తిని ఎన్నుకుంటారని, అందుకు తానే ఉదాహరణనని, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తనను తిరస్కరించారని, కొన్ని నెలల తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపించారని చెప్పారు. తాను మెషిన్‌లను ఎప్పుడూ తప్పుపట్టలేదని తెలిపారు.

# ఈ వారమే జమిలి బిల్లు!

- పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న కేంద్రం - నేటి బిల్లుల జాబితాలో లేకపోవడంతో
- ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్న ఊహాగానాలు - పునరాలోచన లేదన్న బీజేపీ వర్గాలు
- పార్టీల మద్దతు కూడగట్టేందుకు యత్నాలు - ఎన్నికలు ఎప్పుడనే దానిపై అస్పష్టత



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ప్రతిష్ఠాత్మకమైన జమిలి ఎన్నికల బిల్లును పార్లమెంట్‌లో ఈ వారమే ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్ ఈ బిల్లును ప్రవేశ పెట్టనున్నట్లు కేంద్ర వర్గాల ద్వారా తెలిసింది. లోక్‌సభకు, దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభలకు కలిపి ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లులకు గత గురువారం కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. కాగా, సోమవారమే జమిలి ఎన్నికల బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెడతారనే ప్రచారం జరిగింది. కానీ, సోమవారం ప్రవేశ పెట్టనున్న బిల్లుల జాబితాలో జమిలి ఎన్నికల బిల్లు లేకపోవడంతో.. ఈ విషయంలో కేంద్రం వెనక్కి తగ్గిందనే ప్రచారం మొదలైంది. అయితే, ఈ ప్రచారాన్ని బీజేపీ వర్గాలు కొట్టిపారేశాయి. జమిలి ఎన్నికల విషయంలో వెనక్కి తగ్గేదేలేదని స్పష్టం చేశాయి. మంగళవారం గానీ, ఈ వారంలో గానీ బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉందని పేర్కొన్నాయి. కాగా, జమిలి ఎన్నికలకు సంబంధించి రెండు బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో మొదటిది.. లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లు కాగా, రెండోది శాసనసభలున్న కేంద్ర పాలిత ప్రాంతాలకు ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు ఉద్దేశించిన సాధారణ బిల్లు. ఉభయ సభల్లో ఈ బిల్లులను ప్రవేశపెట్టి, వెంటనే జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపనున్నట్టు బీజేపీ వర్గాలు తెలిపాయి. ఈసారి కేవలం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపైనే కేంద్రం దృష్టి సారించింది. పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల విషయంలో మాత్రం కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోలేదు. స్థానిక ఎన్నికలను తర్వాత దశలో పరిశీలించనున్నట్టు బీజేపీ వర్గాల ద్వారా తెలిసింది.

జమిలి ఎన్నికల కోసం మొత్తం ఆరు బిల్లులు పెట్టాల్సి ఉండగా, ప్రస్తుతం రెండింటికే పరిమితం అవుతున్నారు. తొలి బిల్లులో రాజ్యాంగంలోని ఆర్టికల్ 83 (పార్లమెంటు కాలపరిమితి), ఆర్టికల్ 172 (అసెంబ్లీ కాలపరిమితి)లను సవరిస్తారు. ఇందుకు ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మంది సభ్యుల మద్దతు అవసరం ఉంటుంది. లోక్‌సభలో మూడింట రెండు వంతులు అంటే 361 మంది సభ్యుల మద్దతు కావాలి. కానీ, ఎన్డీయే కూటమి బలం 293 మాత్రమే. వైసీపీ, బీజేడీ, అన్నాడీఎంకే మద్దతు ఇచ్చినా 2/3 చేరుకోవడం అసాధ్యం. రాజ్యసభలోనూ 154 మంది ఎంపీల మద్దతు కావాలి. ఎన్డీయే బలం నామినేటెడ్ సభ్యులను కలుపుకొని 119 మాత్రమే. అంటే, ఉభయ సభల్లో బిల్లు నెగ్గడం అంత తేలికేమీ కాదు. అయితే, జమిలి బిల్లుపై వీలైనన్ని పార్టీల మద్దతు కూడగట్టుకునేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. అలాగే, జమిలి ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే విషయంలోనూ స్పష్టత లేదు. కానీ, ఎప్పుడు ఎన్నికలు జరిగినా దేశమంతా ఒకేసారి నిర్వహించాలని కేంద్రం ప్రయత్నిస్తోంది.

**రాష్ట్రాలకు రూ.71,889 కోట్లు**

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం వివిధ పద్దుల కింద రాష్ట్రాలకు రూ.71,889 కోట్ల నిధులు విడుదల చేసింది. 15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు మంజూరు చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ ఆదివారం పేర్కొంది. జాతీయ విపత్తు ఉపశమన నిధి (ఎన్డీఎంఎఫ్), పోస్ట్-డెవల్యూషన్ రెవెన్యూ లోటు (పీడీఆర్డీ) గ్రాంట్, స్థానిక సంస్థలకు గ్రాంట్లు, ఎస్డీఆర్ఎఫ్, ఎస్డీఎంఎఫలలో కేంద్రం వాటా, ఎన్డీఆర్ఎఫ్ అదనపు సాయంలో భాగంగా కేంద్రం ఈ నిధులు విడుదల చేసింది. రెవెన్యూ లోటు పూడ్చడానికి పీడీఆర్డీ గ్రాంటు కింద రూ.18,362.25 కోట్లు, పట్టణ స్థానిక సంస్థలకు రూ.6,845 కోట్లు, గ్రామీణ స్థానిక సంస్థలకు రూ.20,847.25 కోట్లు, ఆరోగ్య రంగం గ్రాంట్ కింద రూ.2,894.01 కోట్లు, ఎస్డీఆర్ఎఫ్, ఎస్డీఎంఎఫలలో కేంద్రం వాటా కింద వరుసగా రూ.15,823.20 కోట్లు, రూ.1,385.45 కోట్లను మంజూరు చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది.

## విష్ణు అనుచరులతో ప్రాణహాని ఉంది

**మా అమ్మను, నా కుటుంబాన్ని భయపెడుతున్నారు**

**తనపై కుట్ర జరుగుతోందంటూ మంచు మనోజ్ లేఖ**

**హైదరాబాద్ సిటీ, డిసెంబరు 15:** మంచు మోహన్‌బాబు కుటుంబంలో మరో వివాదం తెరపైకి వచ్చింది. అన్నదమ్ములు విష్ణు, మనోజ్ మధ్య మళ్లీ విభేదాలు భగ్గుమన్నాయి. జనరేటర్‌లో పంచదార కలిపిన డీజిల్‌ను పోసి విద్యుత్తు సరఫరా నిలిపివేయడం ద్వారా విష్ణు అనుచరులు నన్ను, నా కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేశారని మంచు మనోజ్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం మీడియాకు ఓ లేఖ విడుదల చేశారు. "నన్ను, నా కుటుంబాన్ని విష్ణు, అతడి అనుచరులు పలు విధాలుగా భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. శనివారం నేను షూటింగ్ వెళ్లగా.. నా భార్య కుమారుడి స్కూల్‌లో జరుగుతున్న కార్యక్రమానికి వెళ్లారు. మా అమ్మ పుట్టిన రోజు సందర్భంగా కేక్ ఇచ్చే నెపంతో మంచు విష్ణుతోపాటు అతడి అనుచరులు రాజ్ కందూరు, కిరణ్, విజయ్ రెడ్డితోపాటు కొంతమంది బౌన్సర్లు ఇంటికి వచ్చారు. ఈ సమయంలో వారు నా జనరేటర్‌లో పంచదార కలిపిన డీజిల్‌ను పోశారు. దీని కారణంగా కరెంట్ సరఫరాలో అంతరాయం కలడంతోపాటు జనరేటర్ నుంచి నిప్పు రవ్వలు ఎగిసిపడ్డాయి. జనరేటర్‌కు సమీపంలోనే కార్లు, గ్యాస్‌కు సంబంధించిన కనెక్షన్లు ఉన్నాయి. ఒక వేళ నిప్పురవ్వల కారణంగా అగ్ని ప్రమాదం జరిగి ఉంటే ఇంట్లో ఉన్న నా 9 నెలల పాప, వృద్ధురాలైన నా తల్లి, అంకుల్, ఆంటీల ప్రాణాలకు ముప్పు ఏర్పడేది. మా అమ్మ పుట్టిన రోజున ఇలా జరగడం నా మనసును కలిచివేసింది.

# ప్రభుత్వ జీవోను ధిక్కరించి..

## జగిత్యాలలో ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు

**కవిత భూమిపూజ.. కేసులు పెట్టినా భయపడబోమని స్పష్టం**



**తొలి సమయం జగిత్యాల, డిసెంబరు 15:** ఉద్యమ తెలంగాణ తల్లిని, తల్లిలోని బతుకమ్మను కాపాడుకుంటామని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని గ్రామగ్రామాన ఎండగడతామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ జీవోను ధిక్కరించి జగిత్యాల జిల్లా కేంద్రంలో 22 అడుగుల ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు కవిత ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు ఉద్యమంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకున్నామని, ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తెలంగాణ తల్లి విగ్రహాన్ని, ఆమె చేతిలో ఉండే బతుకమ్మ కూడా వద్దంటోందని విమర్శించారు. ఉద్యమ తెలంగాణ తల్లిని గ్రామగ్రామాన ప్రతిష్ఠించుకుంటామని, కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. తమలో ధైర్యాన్ని, స్ఫూర్తిని నింపిన ఉద్యమ తెలంగాణ తల్లినే ఆరాధిస్తామని చెప్పారు. ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జగిత్యాలలో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్... పార్టీని వీడి ద్రోహం చేశారని విమర్శించారు. 'బతుకమ్మ తల్లి మాదిరా.. కాం గ్రెస్ తల్లి మీదిరా' అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ పాల్గొన్నారు. కాగా, జగిత్యాల జిల్లా సారంగపూర్ కస్తూర్బా పాఠశాలను కవిత సందర్శించారు. ఇటీవల పాఠశాల విద్యార్థులు ఆరుగురు చలి తీవ్రతతో అస్వస్థతకు గురై, ఆస్పత్రిలో చికిత్స అనంతరం కోలుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యం లో కవిత పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కనీస సౌకర్యాలు, బోధన తదితర అంశాలపై ఆరా తీశారు.

# ఆయుధాలు వీడండి

**మీ పునరావాసం బాధ్యత మాది**

**మావోయిస్టులకు అమిత్ షా పిలుపు**



**జగ్దల్‌పూర్, రాయ్‌పూర్(ఛత్తీసగఢ్), డిసెంబరు 15 :** ఆయుధాలు వీడి జన జీవన స్రవంతిలోకి రావాలని మావోయిస్టులకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. జగ్దల్‌పూర్‌లో ఆదివారం నిర్వహించిన "బస్తర్ ఒలింపిక్స్" క్రీడల కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఆయుధాలు వీడిన మావోయిస్టులకు పునరావాసం కల్పించే బాధ్యత తమదేనన్నారు. అంతకు ముందు రాయ్‌పూర్‌లోని పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్రపతి కలర్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఛత్తీసగఢ్ రాష్ట్రంలో మావోయిస్టుల సమస్యను 2026 మార్చి 31కల్లా నివారించేందుకు కట్టుబడి ఉన్నాయని చెప్పారు. ఆ రాష్ట్రంలో ఈ సమస్య నివారణ అయితే దేశమంతటా నివారణ అయినట్లేనన్నారు. మావోయిస్టు వ్యతిరేక పోరులో ఛత్తీసగఢ్ పోలీసులు గడచిన ఏడాది కాలంగా గణనీయ విజయాలు సాధించారని పేర్కొన్నారు. 287 మంది మావోయిస్టులను నిర్మూలించారని, దాదాపు 1000 మందిని అరెస్టు చేశారని తెలిపారు. ఈ ఒక్క రాష్ట్రంలోనే 837 మంది మావోయిస్టులు లొంగిపోయారని చెప్పారు. 14 మంది అగ్రనేతలు హతమయ్యారని వివరించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో గత పదేళ్లలో దేశ వ్యాప్తంగా మావోయిస్టు ఉద్యమాన్ని అదుపు చేశామన్నారు. కాగా లొంగిపోయిన ఏపీ, తెలంగాణ, ఛత్తీసగఢ్, ఒడిశా, మహారాష్ట్ర, అసోం రాష్ట్రాలకు చెందిన మావోయిస్టులతో అమిత్‌షా జగ్దల్‌పూర్‌లో సమావేశమయ్యారు. వారు హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## తప్పు నాదే.. క్షమించండి

**సారీ చెప్పడం తప్ప మాట్లాడలేని స్థితిలో ఉన్నా**

**జర్నలిస్టు రంజిత్‌తో మంచు మోహన్‌బాబు**

**కుటుంబానికి అండగా ఉంటానని హామీ**

**తొలి సమయం హైదరాబాద్ సిటీ, డిసెంబరు 15:** జర్నలిస్టుపై దాడి ఘటనలో సినీనటుడు మోహన్ బాబు తన తప్పును అంగీకరించారు. బాధిత జర్నలిస్టు రంజిత్, అతని కుటుంబ సభ్యులకు స్వయంగా క్షమాపణలు చెప్పారు. జల్‌పల్లిలోని తన నివాసం వద్ద తాను చేసిన దాడిలో గాయపడి ఆస్పత్రిపాలైన జర్నలిస్టు రంజిత్‌ను మోహన్ బాబు ఆదివారం పరామర్శించారు. తన కుమారుడు మంచు విష్ణుతో కలిసి సోమాజీగూడలోని యశోద ఆస్పత్రికి వెళ్లిన ఆయన.. బాధిత జర్నలిస్టుకు క్షమాపణ చెప్పారు. రంజిత్ కుమార్తె, ఇతర కుటుంబసభ్యులకు కూడా క్షమాపణలు తెలియజేశారు. ఆ రోజు జరిగిన ఘటనకు తాను బాధపడుతున్నానని, అలా జరిగి ఉండాల్సింది కాదని, తప్పు తనదేనని రంజిత్‌తో అన్నారు. క్షమించమని అడగడం తప్ప.. ఏమీ మాట్లాడలేని



పరిస్థితిలో ఉన్నానని రంజిత్, అతని భార్యాపిల్లలకు వివరణ ఇచ్చుకున్నారు. అలాగే, రంజిత్ కుమార్తెను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఎత్తుకున్నారు. సారీ తల్లి నా వల్లే మీ నాన్నకు ఈ పరిస్థితి వచ్చిందని ఆ చిన్నారితో అన్నారు. అనంతరం, రంజిత్, అతని కుటుంబసభ్యులతో మాట్లాడి.. రంజిత్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రెండు కాళ్లు, భుజాలు, కళ్లకు శస్త్రచికిత్స చేయించుకున్న తనకు... శస్త్రచికిత్సల బాధ ఎలా ఉంటుందో తెలుసునని ఈ సందర్భంగా వారితో అన్నారు. రంజిత్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రంజిత్ కుటుంబానికి అండగా ఉంటానని, ఏ సాయం చేయడానికైనా సిద్ధమని హామీ ఇచ్చారు.

# స్వీయ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్న ఆదర్శ రైతు



**తొలి సమయం హైదరాబాద్, డిసెంబర్,15:** ఆయనో రైతు.. తాను పుట్టి పెరిగిన హైదరాబాద్ లోనే కాక అమెరికా లాంటి అగ్రరాజ్యంలో వేల ఎకరాల్లో వ్యవసాయం చేసి ఎందరో రైతులకు ఆదర్శంగా నిలిచారు.వృద్ధాప్యం మీద పడటంతో తన విగ్రహాన్ని స్వయంగా ఆవిష్కరించుకొని వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. ఆయనే కళ్లెం నరసింహారెడ్డి... ఆదివారం హైదరాబాద్ మొయినాబాద్ లో జరిగిన ఈ విగ్రహా విష్కరణ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. హైదరాబాదులోని కొయ్యడ గ్రామంలో 1937 దసరా రోజున కళ్లెం రాజిరెడ్డి పెంటమ్మ దంపతులకు జన్మించారు కళ్ళెం నరసింహారెడ్డి..చిన్నతనం నుండి వ్యవసాయంపై సహజంగానే ఆసక్తి పెంచుకున్న ఆయన అప్పట్లోనే ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయడమే కాకుండా 1975లో అమెరికా వెళ్లారు.. అక్కడ కూడా దాదాపుగా 30 ఏళ్లపాటు వేరు,వేరు రాష్ట్రాల్లోని ఐదు వేల ఎకరాల్లో వ్యవసాయం చేసి స్థానికుల దృష్టిని ఆకర్షించారు.అక్కడి ప్రభుత్వ నుండి పలు ప్రశంసలు పొందారు. ఇక 2005లో స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత తన పేరిట చిలుకూరు బాలాజీ సన్నిధిలో విశాల వ్యవసాయ క్షేత్రం ఏర్పాటుచేశారు. పలు సాంస్కృతిక సంఘాలకు తోడ్పాటు అందిస్తూ వచ్చారు. వయసు మీద పడటంతో తన గుర్తుగా ఉండాలని స్వయంగా విగ్రహాన్ని తయారు చేయించుకుని తనక్షేత్రంలోనే ఆవిష్కరించారు.. అది కూడా పండగలా కార్యక్రమాన్ని నిర్వహించారు. అటు కోలాటాలు, ఇటు సాంప్రదాయ ఒగ్గు కళాకారుల నృత్యాలతో కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా తన స్వీయ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నారు. వ్యవసాయం పట్ల ఉన్న అమితాసక్తే తనను ఇప్పటివరకు ముందుకు నడిపించిందని, మరోవైపు సామాజిక సేవ వైపు ఉరికొల్పిందని ఆయన అంటున్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసిన ఝాన్సీ రెడ్డి

### అన్నదానం కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ యువ నాయకులు తూనం శ్రవణ్ కుమార్

**తొలి సమయం తొర్రూర్ డిసెంబర్ 15**
తొర్రూరు పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్య జరిగిన వేడుకకు ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమానుల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి చైర్మన్ తిరుపతి రెడ్డి కి తినిపించారు.అనంతరం తొర్రూర్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ ధూనం రోజా ప్రభుదాస్ కుమారుడు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తూనం శ్రవణ్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి .ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.సామాజిక సేవకు సంబంధించిన అంశాలు, అన్నదాన ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. సమాజానికి సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని, ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండాలని చెప్పారు. ఈ వేడుకలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి



రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ హామ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు. సంతోష్, తొర్రూర్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అచ్చిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ చెవిటి సధాకర్ పలువురు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 2వ విడత గొర్ల పంపిణీకై నగదు బదిలీ

# 2 లక్షల రూపాయలు అమలు చేయాలి

**- జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య. - గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 19 చలో**

**- హైదరాబాద్ కరపత్రాల ఆవిష్కరణ**

**తొలి సమయం తొర్రూరు డిసెంబర్ 15**
ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ విడత గొర్ల పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని.. గత ప్రభుత్వ హయాంలో మొదటి విడత పంపిణీలో జరిగిన అవకతవకలకు అవినీతికి తావు లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేసే విధంగా హామీని అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో జీఎంపీఎస్ తొర్రూరు మండల అధ్యక్షుడు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రెండో విడత గొర్రెల పంపిణీ పథకం అమలుకై ధర్నా కరపత్రాల ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ డిసెంబర్16 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలలో గొర్ల పెంపకం దారుల సమస్యలు పరిష్కారానికి అసెంబ్లీలో గొర్ల పంపిణీ కై ప్రత్యేక చర్య తీసుకొని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలన్నారు. అవినీతి సాకుతో రెండో విడత గొర్రెల పంపిణీ చేయకుండా రెండేండ్ల తర్వాత కట్టిన డీడీలను తిరిగి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. అప్పులు తెచ్చి డీడీలు కట్టిన గొల్ల



కురుమలు ఎంతో నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రమాదాలలో ప్రతిరోజు వందలాది గొర్రెలు మృత్యువాత పడుతున్నాయని చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం అందడం లేదని అన్నారు.

ప్రతి మూడు నెలలకు ఒకసారి గొర్రెలు మేకలు అన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వమే నట్టల మందు మరియు తదితర మందులను సరఫరా చేయాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ రెండో విడత పంపిణీ చేస్తానన్న హామీ లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లలోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని... నగదు బదిలీ చేస్తేనే అవినీతికి తావు లేకుండా ఉంటుందని అన్నారు. రెండో విడత పంపిణీ చేస్తానన్న హామీని తక్షణమే ప్రభుత్వం నగదు బదిలీ హామీని అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని లేని యెడల ఇందిరా పార్కు వద్ద ధర్నానే కాదు రానున్న రోజుల్లో గొల్ల కురుమల అందరిని ఐక్యం చేసి ప్రజాభవన్ ముట్టించడానికి కూడా వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో చర్లపాలెం సొసైటీ అధ్యక్షులు గజ్జి మల్లయ్య, ఎద్దు మహేష్, గాజు చంద్రశేఖర్, గజ్జి యాకయ్య, తండ నరేష్, గజ్జి బీమయ్య, గజ్జి మురళి తదితరులు పాల్గొన్నారు.

### మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య సేవలు



**తొలి సమయం కరీంనగర్, డిసెంబర్,15**
మాధవ సేవాసమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఆరెపల్లి, సీతారాంపూర్ ప్రాంతాల పరిధిలోకి వచ్చే శ్రీ రాజరాజేశ్వర కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు చక్రవర్తుల రమణాచారి, ఎల్ రవికాంత్ , శేష శైలజల ఆధ్వర్యంలో వైద్య బృందం రాజరాజేశ్వర కాలనీలో అనారోగ్యంతో వున్న 115 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా మధుమేహ, థైరాయిడ్ పరీక్షలను కూడా నిర్వహించారు. బస్తీలోని ప్రముఖులు బొజ్జయ్య స్థానిక ప్రజల స్థితిగతులు, వారి ఆరోగ్య సమస్యల గురించి సమగ్రంగా తెలియజేశారు. అనంతరం డాక్టర్ రమణాచారి బస్తీ వాసులకు ఆరోగ్య సూచనలు, పరిసరాల పరిశుభ్రతల గురించి వివరించారు. ఈ శిబిరంలో మాధవ సేవాసమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు, కార్యదర్శి గుర్రాల మహేశ్వర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్,విభాగ సహ వ్యవస్థ ప్రముఖ దావులూరి మురళీధర్ తో పాటు సమితి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీవల్లి సేవా సంస్థ లోగోను ఆవిష్కరించిన మంత్రి పొన్నం




**తొలి సమయం కరీంనగర్, డిసెంబర్,15:**
శ్రీవల్లి సేవా సంస్థ లోగోను రాష్ట్ర బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం ఆవిష్కరించారు. ఆలయాల్లో భక్తులకు వివిధ రకాల వాలంటరీ సేవలు అందించే ఉద్దేశంతో ఏర్పాటైన శ్రీవల్లి సేవా సంస్థ ఆశయాలను ఆయనకు కొనియాడారు. భక్తులకు స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు సంస్థ కృషి చేయాలని మంత్రి నిర్వాహకులను కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాలలోని అనేక ప్రముఖ ఆలయాలలో ఆధ్యాత్మిక ఉత్సవాల సందర్భంగా శ్రీవల్లి సేవా సంస్థ సభ్యులు స్వచ్ఛందంగా అందిస్తున్న సేవలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో సేవా సంస్థ నిర్వాహకులు మల్లెబోయిన పుష్పలత, సాకుంట పద్మ, పెందోటలలిత, భార్గవి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

### తొర్రూరు పట్టణం నందు గ్రూప్ 2

## ఎగ్జామ్ కు పకడ్బందీ ఏర్పాట్లు


### క్షుణ్ణంగా పరిశీలిస్తున్న అధికారులు



**తొలి సమయం తొర్రూరు డిసెంబర్15**
తొర్రూరు పట్టణంలో సెంటర్లు ఏర్పాటు చేసిన సెంటర్లలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసినారు పరీక్ష కేంద్రాలకు అంతరాయం కలగకుండా చర్యలు మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ స్మార్ట్ వాచీలు అంటే వస్తువులతో రాకూడదని కేంద్రాల వద్ద 144 సెక్షన్ వివరించడంతోపాటు జిరాక్స్ సెంటర్లను కూడా మూసివేయలన్నారు విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని తాగునీరు వైద్య శిబిరాలు అందుబాటులో ఉండే విధంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించేలా తెలంగాణ ప్రభుత్వం గ్రూప్ 2 ఎగ్జామ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య

**తొలి సమయం ఇల్లందు డిసెంబర్ 15:**
ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య మేనల్లుడు మరియు యాదవ మహాసభ నాయకులు సత్తి వెంకన్న ఉపేంద్రమ్మ ల కూతురు చి. భార్గవ్ =చి. ల. సౌ!! స్వాతి ల వివాహం స్థానిక లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో వైభవంగా జరిగింది. వివాహ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ జిల్లా యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య మరియు యాదవ మహాసభ నాయకులు పాల్గొని నూతన వధూవరులకు అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జిల్లా యాదవ ప్రముఖులంతా ఒకచోట కూడి ఇటీవల జరిగిన యాదవ వన సమారాధన కార్యక్రమం, ఖమ్మం జిల్లాలో గతంలో యాదవ కురుమల హక్కుల సాధన కొరకు జరిగిన భారీ ధర్నా, రాస్తారోకో లతో



కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాల గురించి విపులంగా చర్చించుకుని, రాబోయే ఒకటి రెండు నెలల్లో అలాంటి కార్యక్రమాలు చేపట్టుటకు సిద్ధం కావలసిందిగా నాయకులు సూచించారు ఈ కార్యక్రమంలో వరుడి తల్లిదండ్రులు చింతలచెరువు వెంకటేశ్వరరావు వెంకట నరసమ్మ,,మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు , బండారు ప్రభాకర్, పొదిలి సతీషు తెల్లబోయిన రమణ, కన్నబోయిన రవి, రమేష్, సత్తి వలరాజు, మల్లేశం, చేతుల తిరుపతిరావు, యరగొర్ల రామకృష్ణ పల్లెబోయిన శ్రీను పాల్గొన్నారు.

# తొమ్మిదిమంది నక్సల్స్ అరెస్ట్

**తొలి సమయం చర్ల,డిసెంబర్ 15**
తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లోని జాగర్గుండ పోలీస్ స్టేషన్‌లోని క్యాంప్ పూర్వర్తీ ప్రాంతంలో పేలుడు పదార్థాలతో ఉన్న తొమ్మిది మంది నక్సల్‌లను అరెస్టు చేయడంలో భద్రతా దళాలు పెద్ద విజయాన్ని సాధించాయి. అరెస్టయిన నక్సల్స్ భద్రతా బలగాలకు హాని కలిగించే ఉద్దేశ్యంతో పేలుడు పదార్థాలను ఉంచారు. అరెస్టయిన వారంతా జాగర్గుండ పోలీస్ స్టేషన్‌కు చెందిన వారు. నక్సల్స్ను అరెస్టు చేయడంలో జిల్లా బలగాలు, 150 బెటాలియన్ సీఆర్పీఎఫ్, 201 కోబ్రా ప్రత్యేక పాత్ర పోషించారు. శుక్రవారం కోబ్రా 201 బిఎన్, 150 బిన్ సిఆర్పిఎఫ్, జిల్లా సంయుక్త బృందం క్యాంప్ పువార్టీ పోలీస్ స్టేషన్ జాగర్గుండ నుండి నక్సల్స్ పెట్రోలింగ్ కోసం బయలుదేరింది.అక్కడ అనుమానంగా ఉన్న వ్యక్తులు ఉర్ఫ్ బోటి పిత కుమ్మ ఉమ్ర 28 వర్ష నివాసి పువర్తి తుమలపారా థానా జాగరగుడం20 ముచాకి నంద ఊర్ఫ్ కొండ పిత స్వ. భీమా ఉమ్ర 47 వర్ష నివాసి పువర్తి డబ్బాపారా తానా జాగరగుండా జిలా సుకమా, 03 పితా హుంగా ఉమ్ర 42 వర్ష నివాసి పువర్తి మడకమపారా థానా జాగరగుండ జిల్లా, సుకమా 04





కోస పిత దుల్ల ఉమ్ర 32 వర్ష నివాసి పువర్తి డబాపరా థానా జాగరగుండ సుజిల.5. సోడి దేవ ఊర్ఫ్ నరేష్ పిత హుంగా ఉమ్ర 32 వర్ష నివాసి టేకలగూడేమ థాపన జాగరగుండా జిల్లా సుకమా, 06. మాడవి సుక్క ఉర్ఫ్ బరల్ పిత స్వ. కుమ్మ ఉమ్ర 40 వర్ష నివాసి పువర్తి తుమలపారా థాన జాగరగుండ జిల్లా సుకమా 07. మీప స్వ. బోడడ ఉమ్ర 45 వర్ష నివాసి టేకనగూడం నయాపారా తానా జాగరగుండ 08. సబారస కుమ్మా ఉమ్ర 35 వర్ష నివాసి టేకలగూడం బద్రెపరా తానా జాగరగుండా, ఏవం అన్యాయం టేకలగూడం బద్రెపరా థానా జాగరగుండా, వారి నుండి లాల్ కాలా బిజలీ వైర్ కరీబ్ 07 మీటర్లు, లాల్ కరీబ్ 07 మీటర్లు, లాల్ కరీబ్ మీటరు, టికల్ ఫటాకా 02 ప్యాకెట్, ప్లాస్టిక్ సే బంధా బారూద్ కరీబన్ 200, 300 గ్రాములు జిలేటిన్ రాడ్ 06 నాగ, మాచిస్ 02 నాగ, 04 నాగ డెటోనేటర్, బరామద్ పేలుడు పదార్థాల స్వాధీనం చేసుకున్నారు సంబంధించిన సమగ్ర విచారణ తరువాత, క్యాంప్ పువార్టీ మరియు క్యాంప్ టేకల్గూడ నుండి బయటకు వస్తున్న భద్రతా దళాలు శిబిరానికి వచ్చే మరియు బయలుదేరే మార్గాలను దెబ్బతీసే ఉద్దేశ్యంతో పేలుడు పదార్థాలతో ఐడీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ చర్య చట్టానికి విరుద్ధమని తేలడంతో, క్రైమ్ నెం. 32/2024, సెక్షన్ 4,5 పేలుడు పదార్థాల చట్టం పోలీస్ స్టేషన్ జాగర్గుండ వద్ద నక్సల్ పై నమోదు చేసి, ముందస్తు చర్యలు తీసుకున్న తరువాత, శనివారం అతన్ని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు.

# ఆపరేషన్ కాగర్ పై మావోయిస్టులు లేఖ విడుదల

**తొలి సమయం చర్ల, డిసెంబర్ 15**
కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) వెస్ట్ బస్తర్ డివిజన్ కమిటీ పేరున శుక్రవారం లేఖ విడుదల చేసారు కార్పొరేట్ కారణాలు - ములంగ గ్రామంలో సూరజ్‌కుండ్ ఆపరేషన్ కాగర్ కింద సైనికీకరణ ద్వారా గిరిజనులను నిరాటంకంగా దోచుకోవడానికి కేంద్ర రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయి. యువక్ పాండు మద్వి (వయస్సు 25), గోతుం గ్రామానికి చెందిన కల్మ సోమడు, కోవాసి ఉంగల్ పాశవిక హత్యకు వ్యతిరేకంగా గళం విప్పేందుకు ముందుకు రండి! 10%-%11 డిసెంబర్ 2024 మధ్యాహ్నం 2:00 గంటలకు బీజాపూర్, చెర్పాల్, పోంజేర్, గంగలూర్, రెడ్డి, అన్ని కొత్త క్యాంపుల డి ఆర్ జి , సీఆర్ పీ ఎఫ్ , బస్తర్ పట్టర్లు, అంతకీ గూండాలు ములంగా గ్రామాన్ని చుట్టుముట్టారు. నేను మూడు చోట్ల వరి నూర్పిడి చేస్తున్న సామాన్యులపై దాడి చేసాను బుల్లెట్లు పేల్చుతూ పరుగు పరుగున విదేశీ సైనికులలా దాడి చేశాడు, గ్రామీణ పాండు మాద్వి ఇంట్లోకి ప్రవేశించడం ద్వారా కాల్పుల నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు, కాని పోలీసులు ఆమెను నిరాయుధంగా గాయపడిన స్థితిలో పట్టుకుని దారుణంగా హత్య చేశారు. నక్సలైట్లతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో యూనిఫాంలో ఉన్న ఒక మావోయిస్ట్ చనిపోయాడని మరియు 9 మిమీ పిస్టల్ స్వాధీనం చేసుకున్నాడని పోలీసు యంత్రాంగం మీడియాలో కల్పిత కథనం చెబుతోంది. అతను తమ ప్రాణాలను రక్షించుకోవడానికి కొంతమంది తెల్ల అబద్దాలకోరు


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
पश्चिम बस्तर डिवीजन कमेटी

पश्चिम बस्तर डिवीजन कमेटी
भाकपा (माओवादी)

బందీ బోగం, మంగ్లు బోగం, శాంతి మోదియం, రుక్ని కోర్సా, ఉగా మాద్వి, వినోద్ ముచ్చాకి, బంధువులు. బీజాపూర్ కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఉయికా కూడా చిత్రహింసలకు గురవుతోంది. గ్రామంలోని మహిళలను దారుణంగా కొట్టారు, సన్నీ బోగం పాండే మద్వి, గంగి మద్వి, జోగా మద్వి, ముచ్చాకి, సోని మద్వి, హిద్మే పైకి లేకం, రఘు కోర్సా, మద్వి, జంగి, ముచకి, మంగ్లు ఇళ్లన్నింటిలోకి చొరబడి 848 కొసల 1 లైట్ సెల్, సుక్కును కాల్చివేశారు ముచకి యొక్క 1500 మటన్ 1 %ఎస్త్ర%, రఘు హేమ్లా చికెన్, బద్రు లేకమ్ యొక్క 920 రూ., రవినా కోర్సాస్ పాండు మద్వి కోవాసి ఉంగ కాలం సోమదు తూలి ముచ్చకి, పండే ముచ్చకి, కమ్లి లేకం పాయకి మడకం, గంగే బోగం, నంద బోగం, ప్రజలు తమ ఆస్తులను దోచుకుంటున్నారు, ఇంటికి సరుకులు కావాలి. మంగు లేకం నాణెం రూ.2500, మద్వి టెనెట్ 3 ముక్కలు, రూ.1020 నాణెం. కోస మద్వికి చెందిన 6 సీసాలు, మంగు లేకం రూ.40,000. మంగలి కోర్సా గుడ్డు 200 గుడ్డ ముక్కలు, రాజు పూనెంకు చెందిన మహువా 1 సంచి, కోవా పూనెం బాణం 1, సోను కోర్సా గుడ్డు 8 ముక్కలు, పాండు మడ్కం 1 నెమలి, 1 సెట్టై, సన్నీ బోగం 10 కిలోలు, చక్కర్ కండ 15 కిలోలు, 20 ముక్కలు, లక్కీ కోర్సా 1000 రూపాయల డబ్బు మరియు 15 కిలోల నందు ముచ్చకి బియ్యాన్ని దోచుకున్నాడు. వెళ్ళాను. డిసెంబరు 13న, కాడాలోని వరి కాపలా ప్రాంతంలో నిద్రిస్తున్న ఇద్దరు గ్రామస్తులు కల్మ సోమదా మరియు కోవాసి ఉంగాలను పట్టుకుని, రాత్రి 4 గంటలకు మావోయిస్టులను చంపిన తర్వాత, వారిని కూడా చంపినట్లు పోలీసులు తెలిపారు మృతదేహంతో పాటు రెండు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు, అయితే ఇది పూర్తిగా అబద్ధం, అదే గ్రామానికి చెందిన కల్మ కుమాల్ అనే వ్యక్తిని పోలీసులు పట్టుకుని బీజాపూర్ కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఉన్నాయి. బస్తర్‌లోని అమూల్యమైన ఖనిజ సంపదను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ఆదివాసీలపై అణచివేత విధానాలు అవలంబిస్తున్నారని, మావో యిస్టు పార్టీని ప్రతిఘటించే సూరజ్‌కుండ్ నుంచి తుదముట్టిస్తామంటూ జీవితాలతో ఆడుకుంటున్నారు. గిరిజనులు, ఎందుకంటే గత 4 దశాబ్దాలుగా ఆదివాసీలు తమ నీరు, అడవులు, భూమి హక్కుల కోసం పోరాడుతున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన హనుమకొండ జిల్లా రైతు రక్షణ సమితి అధ్యక్షులు హింగే భాస్కర్



**కమలాపూర్, డిసెంబర్ 15**
హన్మకొండ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం కమలాపురం మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన తిప్పారపు సుధాకర్‌భార్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కి. శే. తిప్పారపు కరుణ(45) వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు హనుమకొండ జిల్లా రైతు రక్షణ సమితి అధ్యక్షులు హింగే భాస్కర్.అనంతరం వారు మాట్లాడుతూ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆప్యాయంగా పలకరించే తిప్పారపు కరుణ లేకపోవడం బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రజ్జి బాపూరావు, రాజేశ్వరరావు, శ్రీనివాసరావు దయాకర్ ,వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఆరేపల్లి, సీతారాంపూర్ బస్తీలో ఉచిత వైద్య సేవలు



**కరీంనగర్,డిసెంబర్ 15**
మాధవ సేవాసమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉచిత వైద్య శిబిరము నగరములోని ఆరెపల్లి సీతారాంపూర్ బస్తీలో గల శ్రీ రాజరాజేశ్వర కాలనీలో నిర్వహించారు. డాక్టర్ చక్రవర్తుల రమణాచారి , డాక్టర్ ఎల్ రవికాంత్ ,డాక్టర్ శేష శైలజ వైద్య బృందము పార్టీ వైద్య శిబిరంలో పాల్గొని బస్తీ లో అనారోగ్యంతో వున్న 115 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా మధుమేహ థైరాయిడ్ పరీక్షలను కూడా నిర్వహించారు. ప్రధానంగా బస్తీ లోని ప్రముఖులు బొజ్జయ్య బస్తి స్థితిగతులు ఆరోగ్య సమస్యల గురించి సమగ్రంగా తెలియజేశారు. అనంతరం డాక్టర్ రమణాచారి బస్తి వాసులకు ఆరోగ్య సూచనలు పరిశుభ్రతల గురించి బస్తీ వాసులకు వివరించారు. ఈ శిబిరంలో మాధవ సేవాసమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు, కార్యదర్శి గుర్రాల మహేశ్వర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్, సమితి సభ్యులు విభాగ సహ వ్యవస్థ ప్రముఖ దావులూరి మురళీధర్జి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు.పట్టణంలోమరోసారి క్రమబద్ధీకరణ కొరకు బీజేపీ డిమాండ్



**తొలి సమయం ఇల్లందు**
పట్టణంలో ప్రభుత్వం అమలు చేసిన క్రమబద్ధీకరణ కొరకు బీజేపీ డిమాండ్ చేస్తోంది, 76 GOను గతంలో నిర్వహించి నప్పటికీ ఇంకా ఎంతోమంది ప్రజలు పట్టాలు పొందలేకపోయారు,ఎంతోమంది ప్రభుత్వానికి చాలాన్ లు కట్టి కూడా పట్టా లు పొందలేని వాళ్ళు ఉన్నారు.ప్రజల్లో పూర్తిగా అవగాహన కల్పించకపోవడం వల్ల కూడా తెలియని వాళ్ళు ధరకాస్తు చేసుకోలేక పోయినారు,కావున ఇప్పటికే ఎంతో ఘన చరిత్ర ఉన్న పట్టణంలో స్థిరాస్తి కలిగి ఉండి కూడా విలువ లేక,బ్యాంకులలో రుణ సదుపాయం లేక ప్రజలు ఇబ్బంది పడ్డారు.ఇట్టి క్రమబద్ధీకరణ వల్ల నైనా ప్రజలకు వారి గృహాలకు విలువ కలిగి స్వాంతన చేకూరుతుంది,కావున ప్రభుత్వం మరోసారి క్రమబద్ధీకరణ అమలుపరిచి నూటికి నూరు శాతం అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టా అందజేయాలని డిమాండ్ చేస్తున్నాము,కానీ పక్షంలో బాధితులను కలుపుకొని దశలవారి ఆందోళనలు చేపట్టగలమని స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101